క్లుప్తంగా

ఆలయానికి రూ.51వేల విరాళం



కామారెడ్డి రూరల్: దేవునిపల్లి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి కామారెడ్డిలో నివాసముంటున్న లచ్చపేట వాస్తవ్యుడు డాక్టర్ సిరిగాధ దేవాచారి రూ.51,116 విరాళం అందించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగయ్య చారి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు బాలయ్య చారి, భాస్కరాచారి, లక్ష్మీకాంతం చారి, తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్‌లో..



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో 44వ జాతీయ రహదారికి పక్కన నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం గ్రామాభివృద్ధి కమిటీ తరఫున రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు గురు స్వామి రాజుకు అప్పగించారు. త్వరలో ఆలయ నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేసి జిల్లాలోనే ఆదర్శ దేవాలయంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు గురుస్వామి హోటల్ రాజు తెలిపారు.

వంటసామగ్రి అందజేత



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): జప్తిజాన్కంపల్లిలో పలువురు నిరుపేదలకు ఆదివారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు వంటసామగ్రితో పాటు టార్పాలిన్లు, దుప్పట్లను అందజేశారు. నిరుపేదలకు రెడ్‌క్రాస్ సొసైటీ అండగా ఉంటుందని ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు రవి గౌడ్ పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ మండలాధ్యక్షుడు, గ్రామసర్పంచ్ దేశబోయిన సాయిలు, సభ్యులు జోషి శ్రీధర్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో దుప్పట్లు..



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లను పంపిణీ చేశారు. దుప్పట్లను డివిజన్ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, కార్యదర్శి శ్రీధర్ జోషి, ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి అందజేశారు. అలాగే కిచెన్ కిట్, టార్పాలిన్ కవర్లను అందిస్తున్నట్లు డివిజన్ చైర్మన్ తెలిపారు.

ఎమ్మెల్యే ఆర్థిక సాయం



రామారెడ్డి(ఎల్లారెడ్డి): గిద్ద గ్రామానికి చెందిన పల్లెల స్వామి ఈ నెల 2న బహ్రెయిన్ దేశంలో మృతి చెందారు. స్వామి మృతదేహం ఆదివారం స్వగ్రామం గిద్ద చేరింది. అంత్యక్రియల నిమిత్తం ఎమ్మెల్యే సురేందర్ రూ.10 వేలను గ్రామ సర్పంచు రాంరెడ్డి, ఎంపీటీసీ ప్రవీణ్ గౌడ్ ద్వారా బాధిత కుటుంబానికి పంపించారు. గిద్ద గ్రామ సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ ప్రవీణ్ గౌడ్, ఉపసర్పంచ్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి పెళ్లికి..



భిక్కనూరు: మోటాట్‌పల్లిలోని నిరుపేద యువతి మాసూరి అరుణ వివాహం సందర్భంగా ఆమెకు గ్రామ సర్పంచ్ మోటాటి రాజేశ్వరీ–రాజిరెడ్డి దంపతులు ఆదివారం పెళ్లి దుస్తుల తో పాటు 50 కిలోల బియ్యం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వరీ రాజిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని నిరుపేదల వివాహానికి తాను సహకారం అందిస్తున్నానన్నారు.

పాడి పశువుల పెంపకంపై అవగాహన

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మల్లయ్యపల్లిలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాడి రైతులకు పశువుల పెంపకంపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాల దిగుబడి పెరిగేందుకు పశు జాతుల ఎంపిక, వాటి మేతకు గడ్డి జాతుల రకాలను మంచి వాటిని ఎంచుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ సేవా సమితి కార్యవర్గం

మాచారెడ్డి: అయ్యప్ప ఆలయ సేవాసమితి మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మినుకూరి బ్రహ్మానందరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లోయపల్లి శ్రీధర్ రావు, కోశాధికారిగా దుద్దిల్ల పరమేశ్వర్, ఉపాధ్యక్షులుగా పాత నరేష్ కుమార్, సహాయ కార్యదర్శిగా ఇందూరి సిద్ద గౌడ్, సలహాదారులుగా జైన రంగరాజు, మేడం సందీప్ కుమార్, సాయి చరణ్, రాములు తదితరులను ఎన్నుకున్నారు.

నిద్రపోతున్న నిఘా నేత్రాలు

- నాలుగేళ్ల క్రితం సీసీ కెమెరాల ఏర్పాటు
- పని చేయకపోయినా పట్టించుకోని యంత్రాంగం
- చోరీలు జరిగితే వ్యాపార సముదాయాల సీసీ ఫుటేజీలను ఆశ్రయిస్తున్న పోలీసులు



నస్రుల్లాబాద్(బాన్సువాడ): నిఘా లోపించడంతో దొంగతనాలు పెరిగి పోతున్నాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నాలుగేళ్ల క్రితం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు చెడిపోయాయి. దీంతో దొంగతనాలు జరిగితే ఆధారాలు సేకరించడానికి పోలీసులకు కష్టమైపోతోంది. ఇదివరకు పని చేసిన ఎస్సై, నస్రుల్లాబాద్ బస్టాండ్ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. మధ్యలో సీసీ కెమెరాలు మరమ్మతులకు వచ్చాయి. అయినా ఎవరూ పట్టించుకోలేదు. అప్పటి నుంచి నేటి వరకు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై కెమెరాలు లేక పోవడంతో క్రిమినల్స్‌కు ఆడిందే ఆటగా మారింది. దీనితో ఏవైనా చోరీలు, దోపిడీ ఘటనలు జరిగినప్పుడు వ్యాపార సముదాయాలను సంప్రదిస్తున్నారు. అందులోను కేవలం వారి షాపు వద్ద జరిగినవే కనబడటంతో వాటి వల్ల ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతోంది.

చోరీలు జరుగుతున్నా స్పందన శూన్యం

మండల కేంద్రానికి చెందిన పలువురి బైక్‌లను దొంగిలించిన ఘటనలు ఇటీవల చోటు చేసుకున్నాయి. ఓ వ్యక్తి కుల వత్తి చేసుకోవడానికి చెట్టు ఎక్కి దిగి వచ్చే సరికి బైక్ దొంగతనం జరిగింది. ఇది జరిగి సంవత్సరాలు జరిగినా లాభం లేకుండా పోయింది. అంతే కాకుండా నెమ్లి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధికి చెందిన బైక్ ఆలయం ముందు నిలిపి దైవ దర్శనం చేసుకుని వచ్చే సరికి ఎత్తుకెళ్లారు. వారం రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి ముందు నిలిపిన బైక్‌ను కొంత దూరం నడిపించుకుంటూ తీసుకెళ్లి మరీ ఎత్తుకెళ్లారు. ఈ ఘటనను ఓ పంక్చర్ షాపులో పరిశీలన చేసినా ఉపయోగం లేకుండా పోయింది. బాన్సువాడ–బోధన్ రహదారి వెంట సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాదాలు చేసి తప్పించుకుని వెళ్లే వారిని తేలికగా పట్టుకోవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రతి ఇంటి నుంచి మట్టి సేకరణ



లింగంపేటలో మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు



తాడ్వాయిలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): తాడ్వాయి, లింగంపేట మండల కేంద్రాల్లో ఆదివారం బీజేపీ నాయకులు ఇంటింటికి వెళ్లి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి రాంరెడ్డి, మర్రి బాపురెడ్డిలు మాట్లాడారు. 75 సంవత్సరాల స్వాతంత్య్ర అమృతోత్సవం సందర్భంగా అమర వీరుల స్తూపం నిర్మాణం కోసం 'మేరా దేశ్ మేరా మిట్టీ' కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి దేశ ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించడానికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశ సేవలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతిని భారత దేశం కోరుకుంటుందన్నారు. ఇందు కోసం అన్ని దేశాలను ఏకం చేసి శాంతిని నెలకొల్పుతున్నట్లు తెలిపారు.

బీజేపీ నాయకులు రవీందర్‌రావు, లింగారావు, మురళి, అశోక్, బొల్లారం సాయన్న, కిష్టారెడ్డి, శివుడు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరిక

బిచ్కుంద(జుక్కల్): మండలంలోని పెద్ద దేవాడాలో ఎంపీపీ అశోక్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే హన్మంత్ సింధే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నామని, పార్టీ బలోపేతానికి తాము కృషి చేస్తామని వారు తెలిపారు. సర్పంచ్ శివానంద్ అప్ప, వెంకట్రావు దేశాయ్, తదితరులు ఉన్నారు.

'రెడ్‌క్రాస్' ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నందివాడలో రక్తదానం చేస్తున్న యువకులు



రక్తదానం చేస్తున్న రాజిరెడ్డి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): నందివాడ గ్రామంలో ఆదివారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువకులు ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో 23 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సర్పంచ్ స్వాతి, ఐఆర్‌సీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, జీపీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

రక్త హీనతతో బాధపడుతున్న గర్భిణీకి..

రాజంపేట: కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న కవిత అనే గర్భిణీకి ఆపరేషన్ నిమిత్తం ఏ–నెగెటివ్ రక్తం అవసరం కావడంతో కవిత కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితిని సంప్రదించారు. దీంతో రాజంపేట మండల కేంద్రానికి చెందిన రాజిరెడ్డి రక్తదానం చేసి బాధితురాలి కుటుంబానికి అండగా నిలిచాడు.

ఆధ్యాత్మికం..

వైభవంగా సీతారామ విగ్రహ ప్రతిష్ఠాపన



బాన్సువాడ రూరల్: శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్వగ్రామం పోచారంలో రూ.50 లక్షల దేవాదాయ నిధులతో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ ఆలయంలో ఆదివారం స్థిర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితులు సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మి జీవితంలో ఆనందరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత వైపు మళ్లితే సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివెరిసి, ప్రజలు, పాడిపంటలు సుభిక్షంగా ఉంటాయన్నారు. ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో భుజంగ్‌రావు, డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమరేశ్వర మందిరంలో..

బిచ్కుంద(జుక్కల్): వాజిద్‌నగర్‌లోని అమరేశ్వర మందిరంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విగ్రహాన్ని మౌంట్ కైలాష్ నుంచి తీసుకొచ్చి మందిరంలో ప్రతిష్ఠాపన చేస్తున్నామని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ శంకర్ పటేల్ కోరారు. అన్నదానం చేస్తున్నామన్నారు.

కొనసాగుతున్న శ్రావణమాస నిత్య భజనలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు అమర్లబండ, ధర్మారావ్‌పేట్, పద్మాజీవాడి, అడ్లూర్ ఎల్లారెడ్డి, భూంపల్లి, కుప్రియాల్ తదితర గ్రామాల్లో శ్రావణమాస నిత్య భజన కార్యక్రమం కొనసాగుతుంది. మండల కేంద్రంలో శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో భజన కీర్తనలు ప్రతి రోజు గంట పాటు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల నర్సారెడ్డి తెలిపారు.

శబరి మాత ఆశ్రమంలో ..

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరి



మాత ఆశ్రమంలో భక్తులు భగవన్నామ సంకీర్తనలతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక భజనలు చేశారు. అలాగే ఆలయం ప్రాంగణంలోని వేంకటేశ్వర, దత్తాత్రేయ, మార్కండేయ ఆలయాలలో పూజలు చేశారు. రెండో శనివారం కావడంతో మెదక్, కరీంనగర్, హైద్రాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కిటకిటలాడిన సిద్ధరామేశ్వరాలయం



భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయం శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందె మహేందర్‌రెడ్డి, ఈవో శ్రీధర్, పూజారులు సిద్ధగిరిశర్మ, రామగిరిశర్మ, రాజేశ్వరశర్మలు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మైలారం కొచ్చరి మైసమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు శ్రావణ మాస పూజలు నిర్వహించారు. నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

చుక్కాపూర్‌కు పోటెత్తిన భక్తులు



మాచారెడ్డి: చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

సమాచారం..

12న బంద్‌కు పిలుపు

బిచ్కుంద(జుక్కల్): సనాతన హిందూ ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ నెల 12న బిచ్కుంద బంద్‌కు హిందూ సంఘాలు పిలుపునిచ్చాయి. వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపి బందులో పాల్గొనాలని వారు కోరారు.

నేడు కురుమల ఆత్మీయ సమ్మేళనం

బాన్సువాడ రూరల్: బీర్కూర్‌రోడ్‌లో గల ఎస్‌ఎంబీ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించే బాన్సువాడ నియోజకవర్గ కురుమల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంత చేయాలని కురుమ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ కురుమ కోరారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సమ్మేళనంలో శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సురేందర్‌రెడ్డి తదితరులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు.

బోర్లం గ్రామానికి స్పీకర్ రాక

బాన్సువాడ రూరల్: శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా బోర్లంలోని ఆది బసవేశ్వర ఆలయంలో నిర్వహించే జాతర ఉత్సవానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరు కానున్నట్లు గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపన్‌పల్లి సాయిలు, ప్రధాన కార్యదర్శి జగ్గ ఆనంద్‌లు తెలిపారు.

నస్రుల్లాబాద్‌లో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ): హాజీపూర్, సంగం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలు, పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు ఎంపీపీ పాల్త్య విఠల్ తెలిపారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



ఎల్లారెడ్డిలో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నేతలు

సాక్షి నెట్‌వర్క్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మను వర్ధంతి జిల్లాలో ఆదివారం నిర్వహించారు. ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూస్వాములపై ఐలమ్మ చేసిన పోరాట పటిమను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.



తిర్మన్‌పల్లిలో ..



తాడ్వాయి మండల కేంద్రంలో..



జువ్వాడిలో..



గాంధారిలో..



లింగంపేట మండల కేంద్రంలో..



రాజంపేటలో..



జుక్కల్‌లో..



రాంపూర్‌లో..



మాచారెడ్డిలో..



జిల్లా కేంద్రంలో .. బీజేపీ నాయకులు



బోర్లంలో..

చాకలి ఐలమ్మ విగ్రహానికి వినతి



కామారెడ్డి టౌన్: తమను రెగ్యూలర్ చేయాలని చాకలి ఐలమ్మ విగ్రహానికి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఆదివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఎస్ఎస్ఏ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



కామారెడ్డి టౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. ఆదివారం పట్టణ శివారులోని అడ్లూర్ బైపాస్ వద్ద సర్వే నంబర్–527లో కామారెడ్డి జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లకు సంబంధించి భూమి పూజ చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు న్యాయం చేస్తామన్నారు. ఇళ్లు నిర్మించుకోవడానికి గృహలక్ష్మి పథకం అమలు చేస్తామన్నారు. జర్నలిస్టులు సేపూరి వేణుగోపాలచారి, అనిల్‌రెడ్డి, ప్రశాంత్, గంగాధర్, శ్రీనివాస్, దయానంద్, రాజేష్, సురేష్, ఆంజనేయులు, భాస్కర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబొద్దిన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, తదితరులున్నారు.

పండుగలను శాంతియుతంగా చేసుకోవాలి

పిట్లం(జుక్కల్): మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎస్సై విజయ్‌కొండ ఆదివారం వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలందరు వినాయకచవితి, మిలాద్–ఉన్–నబీ పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. పండుగల సమయంలో అల్లర్లకు, గొడవలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల నాయకులు విజయ్, సహకార సంఘం అధ్యక్షుడు శఫ్దంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి నూతన కార్యవర్గం ఎన్నిక



రాజంపేట: మండల కేంద్రంలో పద్మశాలి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మచ్చ నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా మచ్చ భాస్కర్, కార్యదర్శిగా పాముల సంతోష్, సహాయ కార్యదర్శిగా హరిక్రిష్ణ, మహేశ్వరి నర్సింలు, కోశాధికారులుగా దేవుని బద్రినాథ్, ఇప్పకాయల రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ముసురు వర్షంతో ఇబ్బందులు

మద్నూర్(జుక్కల్): మండలంలో వారం రోజులుగా వానలు దంచి కొడుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ముసురు వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వదలకుండా పడుతున్న ముసురు వానతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేకపోయారు. చేతికొచ్చిన పెసర, మినుము పంటలు వర్షంతో తడిసిముద్ద అయ్యాయని రైతులు లబోదిబోమంటున్నారు.

కరాటేలో పెద్దమల్లారెడ్డి బాలికల ప్రతిభ



భిక్కనూరు: హైదరాబాద్‌లో వంకన్ కరాటే జాతీయ స్థాయి పోటీల్లో పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన బాలికలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆదివారం సాధించారు. ప్రథమ బహుమతి కమ్మరి లౌకిక, ద్వితీయ బహుమతి రచన, తృతీయ బహుమతి శ్రావణి సాధించారు. వీరికి వంకన్ సంస్థ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు.

సత్తా చాటిన పాల్వంచ విద్యార్థి



మాచారెడ్డి: పాల్వంచలోని ఆర్ఆర్ టాలెంట్ పాఠశాలకు చెందిన విద్యార్థి కరాటేలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మూడో ర్యాంక్ సాధించాడు. ఇటీవల హైదరాబాదులోని సరూర్‌నగర్ శోతో ఖాన్ అకాడమీ, ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో పాల్గొని పాల్వంచ మండలం మర్రి వద్ద ఉన్న ఆర్ఆర్ టాలెంట్ పాఠశాలకు చెందిన శ్రీ హర్ష అండర్–14 విభాగంలో ప్రతిభ కనబరిచి మూడో ర్యాంకు సాధించాడు. గతంలో కూడా కరాటేలో గోల్డు మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి తెలిపారు.